కర్నూలు | నంద్యాల
వార్త
21 మార్చి , 2024 గురువారం పేజీలు 4

## భవిష్యత్తు ఇచ్చే నాయకుడిని ఎన్నుకోవాలి..

**- టిడిపి అభ్యర్థి టీజీ భరత్**

**కర్నూలు న్యూసిటి, మార్చి 20, ప్రభాతవార్త:** మొదటి సారి ఓటు వేసే వారందరు మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని నందికోట్కూరు రోడ్డులో వున్న సెయింట్ జోసఫ్ కళాశాలలో వారం రోజుల పాటు జరుగుచున్న ఫిస్టా2కె24 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యం పెట్టుకొని జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించడం చాల కష్టమైందన్నారు. ప్రతి విద్యార్థి కేవలం చదువులోనే కాకుండా అన్నిరంగాలపై పట్టు సాధించాలని సూచించారు. ఈఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అందరు గుర్తించాలనారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టెందుకు పారిశ్రామిక వేత్తలు అసక్తి చూపుతారన్నారు. యువత భవిష్యత్తుకు మంచి మార్గం చూపేందుకు కర్నూలులో తాను బాధ్యతగా పనిచేస్తానని హామి ఇచ్చారు. తన టీజివి సంస్థల తరుపున దశాబ్దాలుగా ప్రజాసేవ చేసున్నట్లు చెప్పారు. అయితే అధికారంలో వుంటే ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పారిశ్రామిక వేత్తగా తనకున్న అనుభవంతో ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తానని చెప్పారు. సరైన నాయకుడు సరైన ప్రభుత్వం ఉంటే మంచి పాలన అందుతుందన్నారు.



## రాష్ట్రంలో అభివృద్ధే.. గెలుపుకు అండ..!

**- రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన**

**బేతంచెర్ల, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలే వైసీపీ విజయానికి అండగా నిలుస్తాయని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయం నందు టిడిపి నుండి వైసీపీలోకి చేరిన 40 మంది ముస్లిం సోదరులకు పార్టీ కండువా కప్పి ఆయన ఆహ్వానించారు. చేరిన వారిలో 4వ వార్డుకు చెందిన సుకుర్‌సాహేబ్ హబీబ్ బాష, సయ్యద్ అహ్మద్, ఖాజా బాష, ఖాజా, మున్నా, షఫీ, సుల్తాన్‌లతో పాటు బి మద్దయ్య, డి అశోక్, ఆర్ఎండి ఉశేన్‌బాష తదితరులు టిడిపి నుండి వైసీపీలో చేరారు. ఈకార్యక్రమంలో నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టరు ముర్తుజావలి, ముస్లీం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టరు ఖాజా వుశేన్, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఆజాం బాష, వైసీపీ నాయకులు ఎద్దుల సురేంద్రరెడ్డి, చందురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జనంలోకి.. జగన్..!

- సిద్ధం సభలకు అనుసంధానంగా మేమంతా సిద్ధం
- ఈనెల 27 నుండి వైఎస్ జగన్ బస్సుయాత్ర ప్రారంభం
- మొదటి బస్సు యాత్ర ప్రొద్దుటూరులో
- 28న నంద్యాలలో,29న ఎమ్మిగనూరులో

: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**కర్నూలుకలెక్టరేట్,మార్చి20, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూకుడు పెంచింది.సిద్ధం సభలకు ధీటుగా మేమంతా సిద్ధమంటూ ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి బసుయాత్ర ప్రారంభిస్తున్నారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.బుధవారం కర్నూలులో స్థానిక త్రిగుణ క్లారిక్ఇన్ హోటల్ నందు విలేకరుల సమావేశం జిల్లా నాయకులతో,కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రి టూర్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూలు,నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,నియోజకవర్గ సమన్వయకర్తలు, నియోజకవర్గ పరిశీలకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాలల్లో భిన్నమైన రూపాల్లో ప్రచారం చేస్తూ ప్రజలను ఆకట్టుకుంటుందని అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెలుతూ ఏ ప్రభుత్వం మేలు చేసిందో జనాలను ఆలోచించే విధంగా చేస్తుందని అందులో భాగంగానే మేమంతా సిద్ధం అనే బస్సుయాత్ర కార్యక్రమాన్ని ఈనెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ నుండి ప్రారంభిస్తున్నారని మొదటి బస్సుయాత్ర కార్యక్రమం కడప జిల్లా ప్రొద్దుటూరులో జరుగుతుందని,28వ తేదిన నంద్యాలలో,29వ తేదిన కర్నూలుపార్లమెంట్ పరిధిలోని ఎమ్మిగనూరులో జరుగుతుందని తెలిపారు.అలాగే రాబోవు 30 రోజుల్లో ప్రతి రోజు ప్రతి జిల్లాలో బస్సుయాత్ర ద్వారా బహిరంగ సభలను నిర్వహించడం జరుగుతుందని అలాగే ముఖ్యమంత్రి ఎన్నుకున్న ఒక గ్రామంలో ప్రజలతో ముఖాముఖి ఉంటుందని అక్కడ జిల్లాలోనే బస చేస్తారని కావునా ఆయా జిల్లాల ఎమ్మెల్యేలు, ఎంపిలు, పార్టీ సమన్వయ కర్తలు ప్రతిఒక్కరు మేమంతా సిద్ధం సభలను విజయవంతం చేయడం పై దృష్టిపెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిద్ధం సభ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.రాష్ట్రంలో కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని రాయల సీమలో మరింత ఉత్సాహం కనిపిస్తుందని ఇదే ఉత్సాహాన్ని మే 13న ఓటింగ్ రూపంలో చూపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

**పొత్తులులేకుండా చంద్రబాబు నిలబడలేడు :** చంద్రబాబు రాజకీయ వికలాంగుడని ఇప్పుడు అతనికి ఊతకర్రలుగా జనసేన,బీజేపీ వచ్చాయని ఎంత మంది కలిసి పోటీచేసినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోరాడుతారని మేం మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామని కర్నూలులో న్యాయరాజధాని ఉంటుందని వచ్చే వైసీపీ ప్రభుత్వంలో న్యాయ రాజధానిని ఇక్కడే ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఈ ప్రాంతంలో లా యూనివర్శిటీ శంకుస్థాపన జరిగిందని ఈ విషయాన్ని ప్రతిఒక్క విద్యావంతుడు,కార్యకర్తలు,ప్రతిఒక్కరు గమనించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి తోడ్పాడాలని కోరారు.రాయల సీమ ఇన్‌చార్జ్ రామసుబ్బారెడ్డి,కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మేయర్ బి.వై. రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి,ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రా కిషోర్‌రెడ్డి, నంద్యాల ఎంపి పోచాబ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ప్రస్తుత పోటీలో ఉన్నటు వంటి బుట్టా రేణుక, ఏ.ఎం.డి. ఇంతియాజ్, డిప్యూటీ మేయర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నంద్యాల ఎంపీగా బైరెడ్డి శబరిని.. గెలిపించాలనీ పిలుపు..!

**: పగిడ్యాలలో పర్యటించిన మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి**

**పగిడ్యాల, మార్చి 20, ప్రభాతవార్త:** పగిడ్యాల మండలంలో మాజీ ఎంఎల్ఏ తెలుగుదేశం పార్టీ నాయకులు బైరెడ్డి రాజశేఖరెడ్డి బుధవారం పర్యటించారు. మండలంలోని ఆయా గ్రామాలలోని ముఖ్యమైన నాయకులను వారి ఇండ్లవద్దకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి రానున్న ఎన్నిక సరళిఎలా వుంటుందనీ, వారితో ముచ్చటించారు.రానున్న సార్వాత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థిగా నంద్యాల పార్లమెంటు ఎంపీగా డాక్టర్ శబరి పోటీస్తున్నారు. కావున గెలిపించేందుకు కృషిచేయడంతో పాటు అందరు సహకరించాలనీ కోరారు. ఎట్టిపరిస్థితిలో కూడా ఎంపిగా డాక్టర్ బైరెడ్డి శబరిని గెలిపించు కుందామనీబైరెడ్డి రాజశేఖరెడ్డి నాయకులను కోరారు. అదేవిధంగా పెద్దిరెడ్డి గోపాల్‌రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్యవిషయాలను అడిగి తెలుసుకున్నారు. బైరెడ్డి రాజశేఖరెడ్డి పార్టీలకు అతీతంగా గతంలో ఆయనతో పనిచేసిన నాయకులను, ఆయనను అభిమానించే అభిమానులను అనుచరులను అందరినీ కలిశారు. ఆయన ఆయా గ్రామాలలోకి వెళ్లగానే పూలమాలలువేసి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అంజనేయనగర్ బద్దుల మురళి, బద్దుల రవి, బద్దుల వెంకటయ్య, జెఏశ్వరావు.ప్రభాకర్. వెంకటేశ్వర్లు, పగిడ్యాలలో పల్లె సత్యనారాయణరెడ్డి, పెద్దిరెడ్డి భూషిరెడ్డి, గంగిరెడ్డిగారి చిట్టిరెడ్డి, సర్వేశ్వరెడ్డి, రాయపు పురుషోత్త మరెడ్డి,రాయపు శ్రీనివాసరెడ్డి,బాబురెడ్డి పాల్గొన్నారు.



## సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలి

**: ఎన్నికల ప్రచారంలో కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి**



**ప్యాపిలి మార్చి20 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటితో ఎమ్మెల్యేగా గెలిపించాలని టిడిపి అభ్యర్ది కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి కోరారు. ప్యాపిలి మండలంలోని మాధవరం, రాచర్ల గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫేస్టోలోని అంశాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, ఉచితంగా ఏడాడికి మూడు గ్యాస్ సిలెండర్లను, ఇంటింటికి మంచినీటి కోళాయి, రైతులకు సంవత్సరాలనికి ఇరవై వేల రూపాయలను ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న వైకాపా ప్రభుతాన్ని రానున్న ఎన్నికలలో ప్రజలు చిత్తుగా ఓడిస్తారని తెలిపారు. జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా, ఐకమత్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం లో కోట్ల, కెయి కుటుంబాల హయంలోనే అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. రోడ్లను వెడల్పు చేసి అభివృద్ధి చేశామని పిట్టకథల మంత్రి చెప్పడం సిగ్గుచేటన్నారు. తమకు డోన్‌లో ఇళ్లు లేకపోయినప్పటికి నియోజకవర్గంలోని ప్రజల హృదయాలలో స్దానం ఉందన్నారు. ఎన్నికల ప్రచారాల కోసం గ్రామాలకు వచ్చిన కోట్ల సూర్యునికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్యాపిలి మండలం టిడిపికి కంచుకోట అని రానున్న ఎన్నికలలో కూడ ప్రజలు సైకిల్‌కు ఓటు వేసి కంచుకోట అని నిరూపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు యాదవ్, లక్కసాగరం లక్ష్మిరెడ్డి, మునిసిపాలిటి మాజీ వైస్ చైర్మన్ కేశన్నగౌడు, లక్ష్మినారాయణయాదవ్,చంద్రపల్లె ఆచారి, గండికోట రామసుబ్బయ్య, రామ్మోహన్‌యాదవ్, కొదండరాంయాదవ్, జనసేన నాయుడు, బిజెపి వడ్డె మహరాజు, కెసి.మద్దిలేటి, గ్రామ సర్పంచ్ లక్ష్మినారాయణ, టిడిపి నాయకులు స్వామి పుల్లారెడ్డి, బోంచెర ఉవపల్లె అల్లా శేఖర్, ఎంపిటిసి కాంతారావు, మధుశేఖర్, మాధవరాజు, శ్రీనివాసులు యాదవ్, చిన్నపూజర్ల ఎల్లగౌడ్, మహేష్, సుభాష్, ఖాజాపీరా,హర్ష, సద్దాం తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు నిర్మాణంలో.. కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం..!

- నాణ్యత ప్రమాణాలు గాలికి
- ఎర్రమట్టికి బదులుగా తెల్లమట్టి తరలింపు
- వృధా అవుతున్న రూ.కోట్ల ప్రభుత్వ నిధులు
- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు
- నిర్మాణ పనులపై కన్నెత్తిచూడని అధికారులు



**సూగూరు(మంత్రాలయం), మార్చి 20,ప్రభాతవార్త:** ప్రభుత్వ పనులంటే అందరికీ అలుసే. అడిగేవారు ఉండరు. కాంట్రా క్టర్లు ఆడిందే ఆట పాడిందే పాట.ప్రభుత్వ పనులను ఎలా నిర్మించినా అడిగేవారు కరువయ్యారు. తద్వారా కాంట్రాక్టర్లు పనులను నాణ్యతో లోపంతో నిర్మిస్తుండడంతో పదికాలాలపాటు ఉండాల్సిన పనులు కొద్దిరోజులకే పనికిరాకుండా పోతున్నాయి.ఇందులో భాగంగానే మండల పరిధిలోని సూగూరు గ్రామంనుండి పెద్దకడబూరు మండలం జాలవాడి గ్రామం వరకు నిర్మిస్తున్న ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ నాణ్యతాలోపంతో నిర్మిస్తున్నాడు. గతకొద్ది సంవత్సరాలుగా మంత్రాలయం నుండి సూగూరు, బూదూరు, వి.తిమ్మాపురం, వగరూరు,జాలవాడి గ్రామాల వరకు సుమారు 17 కి.మీ రోడ్డు అధ్వాన్నంగా తయారై ప్రయాణికులు ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.ఈ రోడ్డును వేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి దృష్టికి పలుమార్లు తెలియజేశారు.ఎంఎల్ఏ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ రోడ్డును వేయడానికి ప్రభుత్వం నుండి సుమారు రూ.2.70 కోట్లు మంజూరు చేయించారు. ఈ రోడ్డు నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేశాడు.ఇప్పటికే సూగూరు గ్రామంనుండి జాలవాడి గ్రామం వరకు రోడ్డును తవ్వారు.ఈ రోడ్డును వేయాలంటే మొదటగా కంకరపై నాణ్యత కలిగిన ఎర్రమట్టిని వేయాలి.అయితే కాంట్రాక్టర్ మాత్రం ఎందుకు పనికిరాని తెల్లమట్టిని వేయడానికి సిద్ధం చేశాడు.ఇప్పటికే వందల ట్రిప్పుల తెల్లమట్టిని..

2లో

## స్ట్రాంగ్ రూమ్‌లు పటిష్టంగా ఉండాలి

**: రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్స్ పరిశీలించిన కలెక్టర్ డా.జి.సృజన**



**కర్నూలు,మార్చి 20, ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలకు సంబంధించిన రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్‌లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదేశించారు. బుధవారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా జిల్లా ఎస్పీతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన రాయలసీమ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ బ్లాక్, లైఫ్ సైన్స్ బ్లాక్, లైబ్రరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీలో 8 నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ హాల్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంజినీరింగ్ బ్లాక్ లో పాణ్యం, కోడుమూరు, ఆలూరు, ఎమ్మిగనూరు నియోజకవర్గాలు, లైఫ్ సైన్స్ బ్లాక్ లో కర్నూలు, ఆదోని నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు కౌంటింగ్ హాల్‌లు, లైబ్రరీ బ్లాక్ లో మంత్రాలయం, పత్తికొండ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో స్ట్రాంగ్ రూములకు సంబంధించి ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంకా కొన్ని గదులు చిన్నగా ఉన్నాయని వాటి మధ్యలో ఉన్న పార్టిషన్ గోడలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బసవేశ్వర.. రథోత్సవం..!



**జంపాపురం(కోసిగి), మార్చి 20, ప్రభాతవార్త:** జంపాపురం బసవేశ్వర స్వామి రథోత్సవం బుధవారం సాయంత్రం వైభవంగా జరిగింది..మండల పరిధిలోని జంపాపురం గ్రామంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామికి అర్చకులు ఈశ్వరయ్య స్వామి, సిద్ద రామయ్య స్వామి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఉదయం 3 గంటల నుండి 6 గంటల వరకు రుద్రాభిషేకం, 6గంటల నుండి 6.30గంటల వరకు మహా మంగళ హారతి, సాయంత్రం 4 గంటల నుండి 7 గంటల వరకు స్వామి వారి రథోత్సవం నిర్వహించినట్లు అర్చకులు తెలిపారు..ముందుగా సంప్రదాయ బద్దంగా రాంపురం గ్రామం నుండి తెచ్చిన తమలాపాకులతో బసవేశ్వరుడికి ఆకుపూజ చేసి నైవేద్యం అర్పించిన అనంతరం భక్తులు స్వామి వారిని రథంలో ప్రతిష్టించి భక్తి శ్రద్దలతో..

2లో



# డాక్టర్ బైరెడ్డి శబరి స్వగ్రామమైన ముచ్చుమర్రిలో ప్రజలు బ్రహ్మరథం

## కొత్తముచ్చుమర్రి నుండి భాజాభజంత్రీలతో పురవీదుల్లో ఊరేగింపు



**పగిడ్యాల, మార్చి 20,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి కూతురు డాక్టర్ బైరెడ్డి శబరిని తెలుగుదేశంపార్టీ పార్లమెంటు అభ్యర్థిగా జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈనేపథ్యంలో బైరెడ్డి శబరి అమె స్వగ్రామమైన ముచ్చుమర్రికిమంగళవారం పొద్దు పోయిన అనంతరం స్వగ్రామానికి వస్తున్నట్లు తెలియడంతో కొత్తముచ్చుమర్రి గ్రామ శివారువద్దకు ప్రజలు టిడిపి, బిజెపి,జనసేన నాయకులు వెళ్లి ఘనస్వాగతం పలికారు. కులమతాలకు పార్టీలకు అతీతంగా మహిళలు ముఖ్యంగా పెద్ద ఎత్తున వెళ్లి ఘజమాల వేసిదుశ్శాలువతో సత్కారం చేసి కొత్తముచ్చుమర్రి నుండి పాతముచ్చుమర్రి వరకు భాజీ భజంత్రీలతో ఊరేగింపు చేశారు. ప్రథమంగా బైరెడ్డి వంశం నుండి తండ్రి మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజవేఖరెడ్డి ప్రోత్సాహంతో కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి సమాజసేయడానికి శ్రీకారం చుట్టారు. ఈనేపథ్యంలో వృత్తిరిత్య వైద్యురాలు కావడంతో గత ఐదు సంవత్సరాలనుండి ఉచిత వైద్యాశిభిరాలను నిర్వహించి వృద్దులకు కళ్లద్దాలు ఉచితంగా అందజేయడం వారికి శస్త్రచికిత్సలు ఎంతోమందికి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సొంత డబ్బుతోహైదరాబాదు, కర్నూలు అసుపత్రులలో చికిత్సలు చేయిుంస్తువస్తున్నారు. ఒక వైపు వైద్యసేవలను అందిస్తూనే మరోవైపు సమాజంలో నెలకొన్న సమస్యల పరిష్కారంకోసంఉద్యమాలు చేపడుతూవచ్చారు. భారతీయ జనతాపార్టీచేపట్టిన పిలుపు మేరకు కార్యక్రమాలు చేపట్టడంతో నంద్యాల జిల్లా అధ్యక్షురాలిగా బైరెడ్డి శబరిని నియమించడంతో చురుకుగా పాల్గొంటూవచ్చారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతాపార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షపదవికి రాజీనామా చేశారు. తెలుగదేశంపార్టీలో జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు సమక్షంలో తన తండ్రి బైరెడ్డి రాజశేఖరెడ్డితో పాటు డాక్టర్ బైరెడ్డి శబరి తెలుగుదేశం పార్టీలో చేశారు. నంద్యాల పార్లమెంటు అభ్యర్థిగా బైరెడ్డి శబరి ప్రకటించిన నేపథ్యంలో స్వగ్రామానికి రావడంతోప్రజలు సమీప గ్రామాలనుండి వచ్చిన అభిమానులు తండోప తండాలుగా వచ్చి ఘనస్వాగం పలికారు. కొత్తముచ్చుమర్రి లోని చర్చీలు, ఆలయాలలోప్రత్యేక పూజలు చేసిన డాక్టర్ శబరిని ప్రజలు భాజా భజంత్రీలతో గ్రామంలోని పురవీధులో ఊరేగింపు చేశారు. అనంతరం అమె స్వగృహానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిది డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, కాటం వెంకట్రామిరెడ్డి, బైరెడ్డి నవీన్‌రెడ్డి, కట్టుబడి శ్రీనివాసులు,గూడూరు రవికుమార్‌రెడ్డి, డాక్టర్ సీమకృష్ణ, డాక్టర్ కరీం, చిన్న సుంకన్న, సలీం, నాగన్న, పెద్ద రంగడు, ఎల్లాల చిన్నరాముడు, వనములపాడు తిక్కస్వామి,తెలుగుదేశంపార్టీ బిజెపి, జనసేన, రాజకీయ పార్టీలకు అతీతంగా అభిమానులు, సమీప గ్రామాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబకలహాలతో మహిళ ఆత్మహత్య

**పగిడ్యాల, మార్చి 20,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం సంకిరేణిపల్లెకు చెందిన చాకలి వెంకటస్వామి భార్య చాకలి వెంకటరమణమ్మ (52) కుటుంబ కలహాలవల్ల పురుగుల మందు సేవించిఆత్మహత్యచేసుకుని మంగళవారం రాత్రి మృతి చెందిందీ. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చాకలి వెంకటస్వామి కి ఇద్దరు భార్యలు అయితే మొదటి భార్యకు సంతానం కలగలేదనీ బావించి రెండ వివాహం వెంకటరమణమ్మను చేసుకున్నారు. ఈమెకు ముగ్గురు సంతానం. అయితే వీరు బాగాలు పోతున్నానేపథ్యంలో కుటుంబంలో కలహాలు చోటు చేసుకున్నాయి. దీంతో మనస్థాపానికి గురైన వెంకటరమణమ్మ మంగళవారం రాత్రి 9.30గంటలకు పురుగుల మందు సేవించింది. ఈ విషయం గమనించిన చాకలి వెంకటస్వామి పెద్ద భార్య విషయం చెప్పడంతో అపస్మారక స్థిలోవున్న వెంకటరమణమ్మనునందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికితరలించగా. 11.30గంటలకు వెంకటరమణమ్మ కుమారుడు చిన్న కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు బుధవారం పోస్టుమార్టం నిర్వహించి కేసునమోదు చేసి ధర్యాప్తు చేపట్టినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ జయశేఖర్ తెలిపారు.

## టంగుటూరులో కన్నుల పండువగా శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం

**- దేవరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీసీ**

ఫోటోరైటప్:20బిపిఎల్08: శ్రీ పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

బనగానపల్లెరూరల్,మార్చి20,ప్రభాతవార్త: సాధారణంగా పలు గ్రామాల్లో ఆ గ్రామానికి చెందిన రైతులు,ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అలాగే పంటలు సుభిక్షంగా పండాలని ఐదేళ్లకొకసారి గ్రామ దేవత అయిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవం ఘనంగా నిర్వహిస్తుంటారు. కాని బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లికి ఆ గ్రామస్థులు దేవర ఐదేళ్లకొకసారి కాకుండా ఏటేటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే బుధవారం టంగుటూరు గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవాన్ని ఆ గ్రామస్థులు అత్యంత వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాన్ని తిలకించేందుకు గ్రామస్థుల బంధువులే కాకుండా ఇతర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించారు. ఈ మేరకు టంగుటూరు గ్రామానికి చెందిన స్థానిక తేదేపా నాయకుల ఆహ్వానం మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి టంగుటూరుకు చేరుకుని శ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రజలందరూ శ్రీ పెద్దమ్మ తల్లి దయతో సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్,స్థానిక తేదేపా నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,బీసీ కుటుంబ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అనస్తీసియా వర్క్ స్టేషన్‌కు పరికరాల వితరణ

**కర్నూలు అర్బన్, మార్చి 20, ప్రభాతవార్త:**



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్ వారు రూ.18.75 లక్షల విలువ గల మూడు అనస్తీసియా వర్క్ స్టేషన్‌కు పరికరాలను డోనేషన్ చేయడానికి ముందుకు వచ్చినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే పెషెంట్లకు మెరుగైన వైద్యం అందించడానికి పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వారితో మాట్లాడిన అనంతరం డోనేషన్ ఇవ్వడానికి వారు ముందుకు వచ్చినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పవర్ గ్రిడ్ నామ్స్ ప్రకారం టెండర్స్ వెళ్లినట్లు తెలిపారు. అనంతరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా లిమిటెడ్, ఆసుపత్రి నుండి ఎంఒయు పరికరాలను అవగాహన ఒప్పందల సంతకాలు జరిగాయి. అనంతరం పవర్ గ్రిడ్ సౌజన్యంతో మూడు వర్క్‌స్టేషన్లు డొనెట్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ఈకార్యక్రమానికి ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, అనస్తీసియా హెచ్ఓడి డా.కొండారెడ్డి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ ఎస్‌కె ఎస్ చౌవన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణంలో..కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రోడ్డుపక్కన తరలించి సిద్దంగా ఉంచాడు. ఈ తెల్లమట్టి ఈ రోడ్డు నిర్మాణంలో వాడితే రోడ్డుమాత్రం కొద్దిరోజులకే కుంగిపోయే ప్రమాదం ఏర్పడుతుంది. కాంట్రాక్టర్ తెల్లమట్టిని వాడడంతో రూ.కోట్ల ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నాయి. సదరు కాంట్రాక్టర్ యధేచ్ఛగా నాణ్యతలేని తెల్లమట్టి వాడుతున్నా సంబంధిత ఆర్అండ్‌బి అధికారులు మాత్రం కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. కంట్రాక్టర్ ఇచ్చే మామూళ్ళకు ఆశపడి రోడ్డు నిర్మాణ పనులను తనిఖీ చేయడం కూడా మానేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్అండ్‌బి ఏఈ సాయిసురేష్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతలేని తెల్లమట్టిని వాడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నాణ్యతలేని తెల్లమట్టికి బదులుఎర్రమట్టిని వాడాలని కాంట్రాక్టర్‌కు సూచించినట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తామన్నారు.

## వైభవంగా బసవేశ్వర.. రథోత్సవం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ముందుకు లాగారు.. అంతేకాక దేవుని పూనకంతో స్వామిజీ ప్రవచనాలు పలికారు.. ఈ సందర్భంగా మహిళలు కలశాలు, కాగడాలతో హారతులు ఇవ్వగా, స్వామి వారికి జేజేలు పలుకుతుండగా రథాన్ని లాగి యధాస్థానంలో ఉంచారు. రథం ముందు భక్తులు చేసిన నందికోల సేవ అలరించింది.. ముఖ్యంగా నందీశ్వరస్వామి వేషధారణ పలువురిని ఆకర్షించింది.. అనంతరం ఆనవాయితి ప్రకారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పెద్దలు, గ్రామ మేటీల ఆధ్వర్యంలో మేళా తాళాలతో ప్రత్యేక గుడిలోకి తీసుకెళ్లారు.. ఈ రథోత్సవానికి వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి, ఎంపీపీ లవకుశ ఈరన్న, మండల పార్టీ అధ్యక్షులు బెట్టన్నగౌడ్, సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, యువనాయకులు జగదీష్‌స్వామి, సర్పంచ్ అరోన్, మాణిక్యరాజు, దొడ్డి నరసన్న, వందగల్లు లక్ష్మయ్య, హోళగుంద కోసిగయ్య, కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు. ఈ జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ప్రసాద్ నేతృత్వంలో ఎస్ఐ సతీష్‌కుమార్ పోలీసు బందోబస్తును నిర్వహించారు..

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.34.67లక్షల ఆదాయం

**బనగానపల్లెరూరల్, మార్చి20, ప్రభాతవార్త:**



బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఆలయాల పర్యవేక్షణా ధికారి పి.హరిచంద్రారెడ్డి సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. హుండీ లెక్కింపు ద్వారా రూ.34,67,030ల నగదు, 33 గ్రాముల బంగారం,330గ్రాముల వెండి వచ్చినట్లు ఈవో కామేశ్వరమ్మ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నందవరం ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ అవ్వను దర్శించుకున్న పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి

**పత్తికొండ,మార్చి 20,ప్రభాతవార్త :**

పట్టణంలోని గాంధీనగర్ నందు జరిగిన గద్దెరాళ్ల మారెమ్మ దేవర సందర్భంగా పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి మారెమ్మ అవ్వను దర్శించుకున్నారు. బుడగజంగాల చిట్టి,జమ్మన్న,కందనాతి వారి పిలుపుమేరకు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి దేవర కార్యక్రమానికి హాజరయ్యారు. దేవరకు విచ్చేసిన మురళీధర్‌రెడ్డికి గ్రామనాయకులు ఘనస్వాగతం పలికారు. మారెమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారు అందరిని చల్లగా చూడాలని మొక్కుకున్నట్లు మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కె కోటేశ్వరరావు,కె గోవిందరాజు,దూదేకొండ పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులు రాయుడు,గోపాల్ పాల్గొన్నారు.

## తండ్రి విజయం కోసం తనయుడు ముమ్మర ప్రచారం



**బేతంచెర్ల, మార్చి 20, ప్రభాతవార్తః** డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి విజయం కోసం ఆయన తనయుడు టిడిపి యువ నాయకుడు కోట్ల రాఘవేంద్రారెడ్డి బుధవారం పట్టణంలో ముమ్మరంగా ప్రచారం చేస్తు కులవృత్తుల వారితో మాట్లాడుతూ ముందుకు వెళ్లారు. 6వ వార్డు నందు టిడిపి మండల కన్వీనర్ యల్లా నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, భీమేశ్వర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం జరిగింది. అలాగే 16వ వార్డు నందు రాష్ట్ర క్రిష్టియన్ కమిటీ ప్రతినిధి మేకల నాగరాజు, ఎస్సీ సెల్ ప్రతినిధి రూబెన్‌లతో పాటు పట్టణ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో నిరుద్యోగంతో పాటు పేదరికం, పెరిగిపోయిందన్నారు. ఉపాధి లేకుండా కేవలం సంక్షేమ పథకాల పేరుతో ప్రజానీకాన్ని మభ్యపెడుతూ పాలన సాగించిన ప్రస్తుత ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఎంతో అనుభవం గల వ్యక్తి అని 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు నిరుద్యోగ భృతి అందించేందుకు బిజెపి, జనసేనలతో కలిసి పక్కా ప్రణాళికతో ముందుకెళ్ళడం జరుగుతుందన్నారు. కనుక రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయం తధ్యమని కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వారితో పాటు ఎరుకల చెరువు శివ, మోహన్‌గౌడ్, జాకీరుల్లా బేగ్, కౌన్సిలర్ పూజారి రామాంజనేయులు, మాధవ్, టిడిపి రాష్ట్ర ఎస్టీసెల్ ప్రతినిధి రవీంద్రనాయక్, జనసేన నాయకులు చల్లా మద్దిలేటి స్వామి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## హోం ఓటింగ్‌కు నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్

**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్తః**



ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయింది. మే 13న జరగనున్న ఎన్నికల్లో 85 సంవత్సరాల పైబడిన వారు, శారీరక వైకల్యం ఉన్న ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ జారీకి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ బుధవారం విడుదల చేసింది. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం-12లో ధరఖాస్తు చేసుకున్నాక, అధికారులకు సమర్పించాక పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయడానికి అవకాశం ఉండదు. శారీరక వైకల్యం నిర్ధారించిన మేరకు ఉంటేనే ఈహోం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు విచారణ చేసి అధికారులు అనుమతిస్తారు. పోలింగ్ తేది మే 13కుకు 10 రోజుల ముందు పోస్టల్ బ్యాలెట్ తీసుకున్నవారు ఓటు వేయవచ్చు, పోస్టల్ బ్యాలెట్ ఓట్లను రెండు కవర్లలో ఉంచి పోలింగ్‌స్టేషన్‌లో ఇవ్వాలి. జర్నలిస్టులకు కూడ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసింది. పోలింగ్ రోజు ఎన్నికల వార్తలను కవర్‌చేసే జర్నలిస్టులతో పాటు అత్యవసర సేవల్లో ఉన్నవారందరికి ఈపోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు వినియోగించుకోవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**కొత్తపల్లి,మార్చి20,ప్రభాతవార్త :**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని కొత్తపల్లి ఎస్ఐ హరిప్రసాద్ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని కొత్తపల్లి,లింగాపురం గ్రామాల మధ్య సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతిఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఈ చలనాలను వెంటనే చెల్లించాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వాహనాన్ని నడుపుతున్న వాహనదారులు లైసెన్స్ కలిగిఉండాలన్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ కావాడంలో రోడ్లపై వేళుతున్న క్షుణ్ణంగా పరిశీలించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని వాహనదారులకు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రసాద్‌నాయక్,హరినాథ్ లు పాల్గొన్నారు.

# ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖలో దళారులదే రాజ్యం...!

- చదువుని రాని సర్పంచ్‌లతో బిల్లులు మంజూరు
- ఎన్నికల కోడ్‌లో అధికారులను భయందోళనకు గురి
- వాటర్‌మెన్‌లతో బిల్లులు ఇవ్వాలంటూ బెదరింపులు
- ఎన్నికల కోడ్ వచ్చిన అధికారుల తీరు మారడంలేదు
- నిజాయితిగా పనిచేసే అధికారులపై చిన్నచూపు
- అధికారం లేకపోయిన అధికార పార్టీనేతలతో ఒత్తిళ్లు
- వేసవికాలంలో ప్రజల దాహర్తీ తీర్చడమే ఆశాఖ లక్ష్యం




**ఆత్మకూరు మార్చి20,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్నిశాఖల అధికారులు ఎన్నికల్లో బిజి బిజిగా ఉంటూ ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకోని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, బిల్లులను అన్నింటికి కోడ్ అడ్డు వచ్చింది. ప్రస్తుతం శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖలో దళారుల రాజ్యం ఏలుతుందని చెప్పవచ్చు. చదువు రాని సర్పంచ్‌లతో సంతకాలు చేయించుకోని ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్న దళారులపై ప్రత్యేక నిఘా ఉంచాల్సి ఉంది. అయితే నిజాయితిగా పనిచేసే అధికారులపై చిన్నచూపు చూస్తూ ఆశాఖలోనే ఉన్నతాధికారులతో బెదరింపులు చేస్తూ రాజకీయ నాయకుల కనుసైగలో అధికారం లేకపోయిన అధికార పార్టీ నేతలు ఒత్తిళ్లకు గురి చేస్తున్నారు. వేసవికాలంలో ప్రజల దాహార్తినీ తీర్చేందుకు ఏఈఈ, డీఈఈలు గ్రామ స్థాయి నుంచి ప్రజల దాహార్తినీ దృష్టిలో ఉంచుకోని విధులు నిర్వహిస్తున్నారు. అయితే రాజకీయ ప్రోద్బాలంతో వాటర్‌మెన్ చేసే చిల్లర రాజకీయాలకు ఉన్నత స్థాయిలో ఉన్న రాజకీయ నేతలు కూడా అధికారులను ఇష్టానుసారంగా దూషించడం మొదలు పెట్టారు. ఈశాఖలో కొందరు అధికారులు విధి నిర్వహణలో ప్రజలకు కావాల్సిన గ్రామీణ ప్రాంతాలలో వేసవి కాలంలో ముందస్తు చర్యలు తీసుకోని నీటి ఎద్దడి నివారించే విదంగా చొరవ తీసుకుంటున్నప్పటికి గ్రామీణ ప్రాంతాలలో అధికార పార్టీ ఉద్యోగులు మేము చెప్పిందే జరగాలంటూ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆత్మకూరు, శ్రీశైలం, సున్నిపెంట, వెలుగోడు మండలాలతో పాటు ఇతర మండలాలో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జల జీవన్ మిషన్ పథకం క్రింద పనులు ఇది వరకే చేయించడం జరిగిన్నట్లు సమాచారం. అయితే కొందరు అధికారుల పై పనికట్టుకోని గ్రామీణ ప్రాంతాలలో తప్పుడు సమాచారాలు ఉన్నతాధికారులకు చేరవేస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నతీరుపై కొందరు ఉద్యోగ సంఘం నాయకులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన్నప్పటికి పెండింగ్ బిల్లులు చేయాలంటూ అధికారులపై రాజకీయ వత్తిళ్ల అధికంగా ఉన్నట్లు సమాచారం. ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖలో ముందు దళారుల రాజ్యంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై వెలికి తీయాల్సిన పరిస్థితి నెలకొన్నప్పుడు నాల్గోవతరగతి ఉద్యోగి అధికారులను బయపించే స్థాయి విధులు నిర్వహిస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి విధి నిర్వహాణలో ఉన్న వాటర్‌మెన్ అధికారులను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటన ఆత్మకూరు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఈ దళారి రాజ్యంలో వెలుగోడు, మండలం గుంతకందాల గ్రామానికి చెందిన వాటర్‌మెన్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు తప్పుడు సమాచారం ఇస్తూ బిల్లులు కోసం ప్రభుత్వ కార్యాలయాలో దౌర్జన్యాలకు, అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అధికారులపై తప్పుడు సమాచారం అందిస్తూ పని జరుపుకుంటున్న ఇలాంటి వాటర్‌మెన్‌లను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఎస్సీ,ఎస్టీ కుల సంఘాలు ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నాయి. ఏదిఏమైన్నప్పటికి ఇలాంటి దళారుల మాటలు విని ఉన్నతాధికారులను ఆగౌరవంగా చూసే ఉన్నతాధికారులు ఇప్పటికైన ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖలో నిజం ఎంతో అబద్దం ఎంతో వాస్తవ విషయాలు తెలుసుకోని ముందుకు వెళ్లాలని పలు ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ విషయంపై ఆత్మకూరు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈఈ శ్రీనివాసులను ప్రభాతవార్త వివరణ కోరగా... గ్రామ సర్పంచ్‌లు, కాంట్రాక్టరులే మా దగ్గర బిల్లుల కోసం కార్యాలయంకు వస్తూ ఉంటారు. చదువు రాని గ్రామ సర్పంచ్‌ల తరపున వాటర్‌మెన్‌లు లేకపోతే వారి కుటుంబ సభ్యులు వస్తుంటారని వివరించారు. ఒకవేళ దళారి వ్యవస్థకు కొమ్ముకాస్తే వాటర్ మెన్‌లపై చర్యలు తీసుకునే అధికారం మాకు ఉండదని ప్రభాతవార్తతో తేల్చిచెప్పారు. వేసవి కాలంలో ప్రజలకు ఆర్‌డబ్ల్యుఎస్‌శాఖ పరిధిలోని అన్ని గ్రామాలకు త్రాగునీరు పుష్కలంగా అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు గతంలో చేపట్టిన పనులకు మాత్రమే బిల్లులు అందిస్తామని తెలిపారు. దాదాపుగా మా దగ్గర 3బిల్లులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొత్తపనులు చేయబోమని తెలియజేశారు.



## పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న బెస్త వెంకటరమణయ్య



**నంద్యాల టౌన్, మార్చి 20, ప్రభాతవార్త:** రాయలసీమ వ్యాప్తంగా బెస్తల జనాభా ఎక్కువగా ఉన్నా ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడ రాయలసీమ జిల్లాల్లో బెస్తలకు ఒక్క టిక్కెటు కూడ ఇవ్వకపోవడం శోచనీయమని బెస్త సంఘ సామాజిక వర్గానికి చెందిన వెంకటరమణయ్య విలేఖరులకు వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బెస్త సంఘం వారంతా అన్ని రాజకీయ పార్టీలకు బుద్ధిచెప్పాలని నంద్యాల పార్లమెంటు స్థానం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు రమణయ్య తెలిపారు. బెస్త సామాజిక వర్గీయులందరు అన్నిరాజకీయ పార్టీలకు తగిన బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బెస్త సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నుండి వైసీపీకి వలసల పరంపర



**నంద్యాల క్రైం, మార్చి 20, ప్రభాతవార్త:** టిడిపి నుండి వైసీపీకి ఆకర్షితులై వచ్చిన ప్రతికార్యకర్తకు అండగా ఉంటామని మాజీ మంత్రి శిల్పామోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం 19వ వార్డుకు చెందిన 100 కళాకారుల కుటుంబాలు వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆ వార్డు ఇంచార్జ్ శ్రీరాములు అధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. పొన్నాపురం కాలనీకి చెందిన కళాకారులు టిడిపిని వీడి వైసీపీలోకి రావడం అపూర్వ స్వాగతాన్ని ఇస్తున్నామన్నారు. కళాకారులు మాట ఇస్తే మాట తప్పరని వీరు ఒకేమాట మీద ఐక్యమత్యంగా ఉంటారన్నారు. పొన్నాపురంకు చెందిన రత్నమయ్య మాటను వేదవాక్కుగా కళాకారులు పాటించేవారని అటువంటి వ్యక్తి నేడు మధ్యలేకపోవడం బాధగా ఉందన్నారు. అయితే వారి స్థానాన్ని భర్తీచేస్తు శ్రీరాములు పొన్నాపురం గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరికి తనవంతు సహాయం అందిస్తు మంచిపేరు తీసుకువస్తున్నారని ప్రశంసించారు. పార్టీలోకి వచ్చిన ప్రతిఒక్కరు ధైర్యంగా అడుగులు వేయాలని రాష్ట్రంలో, నంద్యాలలో వైసీపీ జెండా ఎగురవేయడానికి అహర్నిశలు పాటుపడాలన్నారు. ఎన్నో అటంకాలు అవరోధాలు ఎదురయిన జగనన్న శిల్పా రవి సైనికులుగా ముందుకు వెళ్లాలని ఏవరికి భయపడాల్సిన పనిలేదన్నారు. కార్యకర్తలకు, అభిమానులకు, సేవకులకు వైసీపీ కార్యకర్తలకు శిల్పా కుటుంబం అండగా ఉంటుందన్నారు. పార్టీలో చేరిన వారు ఎడవల్లి శ్రీనివాస్, కె చిన్నరామయ్య, కె శ్రీకాంత్, శివరాం, బ్రహ్మం, సురేష్, సుబ్బరెడ్డి, సాయిబాబా, ప్రభాకర్, ప్రవీణ్, శివరాం, మాదవ్, ఉమా శంకర్, ప్రవీణ్ తదితరులు పాలల్గొన్నారు.

## డంప్ యార్డుగా మారిన చాంద్ బడా...



**నంద్యాల టౌన్, మార్చి 20, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో స్థానిక చాంద్ బడా బ్రదర్ మసీదు వద్ద మున్సిపల్ అధికారులు డంపు యార్డుగా మార్చి పట్టణంలోని చెత్తాచెదారం మసీదు ఎదురుగా వేస్తుండడంతో నమాజుకు వచ్చే ప్రజలు, ముస్లీం ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. మసీదు వద్ద చెత్తాచెదారం వేసిన సమాచారం మున్సిపల్ అధికారులకు తెలిసి మూడు రోజులు అవుతున్నా ఇంతవరకు ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీధి ప్రజలు దోమలతో కాటుకు గురయి లేనిపోని రోగాలు, జ్వరాలు వస్తున్నాయని వీధి ప్రజలు వాపోతున్నారు. వీధుల్లో ఉన్న ముసలి ముతక చిన్న పెద్ద వీధిలో ఉన్న దుర్గంధ వాసనకు ముక్కుమూసుకొని తిరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పలువురు వాపోతున్నారు. సాయంత్రం ఇఫ్తార్ సమయంలో వాసన భరించలేక ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. నంద్యాల పట్టణం నడిబొడ్డులో ఇలా మున్సిపల్ అధికారులు డంపుయార్డులు ఉంచడం ఎంతవరకు సబబు పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.

## మినరల్ వాటర్ ప్రారంభం



**నంద్యాల టౌన్, మార్చి 20, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం స్థానిక పద్మావతి శృతివనం కాలనీ నందు విసి కాలనికి చెందిన అహమ్మద్ ఉశేన్ (సూరి భాయ్) వారి ఆహ్వానం మేరకు మాజీ మంత్రి, నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ తులసిరెడ్డి, ఫిరోజ్‌లు మంచినీళ్ళ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు స్వయం ఉపాధిపై అధారపడడం చాల సంతోషంగా ఉందని ఏవరి కాళ్ళమీద వారు నిలబడే విధంగా ఇలాంటి చిన్న చిన్న స్వయం ఉపాధి పనులను చేపట్టాలని తెలియజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత చిన్న మధ్య తరగతి పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు, బ్యాంకు లోన్లు, ఇప్పిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోని మంచి మార్గంలో నడవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్లు మిద్దె ఉశేని, దూదేకుల దస్తగిరి, మంజుల, సుబ్బరాయుడు, వడ్డె జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి పరీక్షల్లో 1,157 మంది విద్యార్థులు గైర్హాజరు

**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో బుధవారం ఇంగ్లీషు పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు సజావుగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం వరుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు పరీక్షలు సాఫీగా జరిగాయి. జిల్లాలో 134 పరీక్షా కేంద్రాల్లో 24,986 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా అందులో 23,825 మంది పరీక్షకు హాజరయ్యారు. 1,157 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా పది ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు, రాష్ట్ర అబ్జర్వర్ ఆర్ఎస్ గంగాభవానీ, జిల్లా పరీక్షల అసిస్టెంట్ కమిషనరు గోపాల్‌తో పాటు పలువురు అధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేశారు. ఎలాంటి మాల్‌ప్రాక్టిస్ కేసులు నమోదుకాపోవడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి20, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా) బుదువారంనాడు ప్రగతి నృత్య కళా ట్రస్ట్, బళ్ళారి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బో...శంభో శజశశంబో శివశంబో, జతిస్వరం, అదిగదిగో శ్రీశైలం తదితర గీతాలకు ప్రగతి, వేదిక, తేజస్విని, ఎం.అమృతవర్షిణి, పూజిత, తదితరులు నృత్య ప్రదర్శనను చేసారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయనృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## ఎదుటివారికి చేతనైనంత సహాయం చేయాలి... అల్లా ఆశీస్సులు పొందాలి



**కర్నూలు విద్య, మార్చి 20, ప్రభాతవార్త:** ఉపవాస ప్రతిఫలం పొందుదాం ఎదుటివారికి చేతనైనంత సహాయం చేయాలి అల్లా ఆశీస్సులు పొందాలి. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్నవారికి అందే ప్రతిఫలం, నిత్యావసర సరుకులు, ఇఫ్తార్ విందులు ఇచ్చిన వారికి ఉపవాస ప్రతిఫలం ఉంటు ందని ఎంఎస్ బిల్డర్ అధినేత కొట్టముళ్ళ మహబూబ్‌బాష తెలిపారు. బుధవా రం కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ ఎంఎస్ బిల్డర్ కార్యాలయంలో ఉపవాసం ఉన్న నిరుపేద మహిళలకు నిత్యావసర సరుకులను మీసాల సు మలత అధ్వర్యంలో పంపిణి చేశారు. ఈసందర్భంగా కొట్టుమల్ల మహబూబ్ బాష మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటూ ఖురాన్ చదవడం, నమాజ్ చేయడం వంటి కార్యక్రమాలు ఎంతో పుణ్య కార్యక్రమని అందరు అల్లా ఆశీస్సులు పొందాలని కోరారు. ఈకార్యక్రమంలో షేక్ అలీమ్ బాష, భాస్కర్‌రెడ్డి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 10తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన ఫ్లెయింగ్ స్క్వాడ్

**పగిడ్యాల, మార్చి 20, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని పాతముచ్చుమర్రి జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రం, పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రం, లక్ష్మాపురం అంచవద్ద ఉన్నడాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని బుధవారం ఫ్లెయింగ్ స్క్వాడ్ బాలాజీనాయక్ తనిఖీ చేశారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రంలో ఛీఫ్ సూపరింటెండెంట్ కె.మదుసూధనరావును పరీక్షలకు ఎవరైనా గైర్హాజరు అయ్యారాఅనీ ఫ్లెయింట్ స్క్వాడ్ బాలాజీనాయక్ ప్రశ్నించారు. 165మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావలసి వుండగా ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారనీ కె.మదుసూధనరావు తెలిపారు. మూడు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఫ్లెయింగ్ స్క్వాడ్ బాలజీ నాయక్ పరీక్షా కేంద్రాలలోఅన్నిఏర్పాట్లు బాగున్నాయనీ సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధంగా సిట్టింగ్ స్క్వాడ్ రవీంద్రనాథ్‌గౌడు, శ్రీనివాసరెడ్డి పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి20, ప్రభాతవార్త :** లోకకల్యాణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాల వీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తంభాగంలో మల్లికాగుం డానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**తుగ్గలి, మార్చి 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మామిళ్లకుంట గ్రామంలో మూడురోజులుగా నూతన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు గ్రామపెద్దల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ ఆంజనేయస్వామి ఆలయం పక్కన నూతనంగా నిర్మించిన శివాలయంలో గణేషుడు, శివపార్వతుల విగ్రహాలను వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. నూతన విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా ఆలయ ప్రాంగణం వద్ద అర్చకులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దంపతులు కూర్చుని అత్యంత భక్తి శ్రద్దలతో వేదపండితుల మధ్య పూజలు నిర్వహించి తమ మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. నూతన విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా గ్రామంలో వినోదం కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పెద్దలు హనుమంతరెడ్డి, సత్యప్ప, హనుమంతు, డీలర్ తిమ్మప్ప, హరి చంద్ర, చింపిరి ఆంజనేయులు, శ్రీనివాసులుశెట్టితో పాటు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**రచ్చుమర్రి(మంత్రాలయం), మార్చి 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాల ఉసేనప్ప అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి సోదరుడు రఘునాథ్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అంత్యక్రియల ఖర్చులకు గాను రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యన్న, శివ, ఉసేని, తిమ్మప్ప, రాజన్న, హనుమంతు, ఈరన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్-2024 ప్రవేశపరీక్ష ధరఖాస్తుకు ఏప్రిల్ 5 ఆఖరు తేది

**-కళాశాలలో ఉచిత కోచింగ్ ఏర్పాటు**

**నంద్యాల విద్య, మార్చి 20, ప్రభాతవార్త:** 2024-25 సంవత్సరానికి రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశం కోసం అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 5 అఖరు తేది అని ఈఎస్‌సి ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ విఎస్ విహెచ్ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. బుధవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈఏడాది 10 తరగతి తో పాటు తత్సమాన పరీక్ష యందు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈఏడాది 10 పరీక్షలు రాస్తున్న విద్యార్థులు కూడ పరీక్షకు ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఓసి, బిసి అభ్యర్థులు రూ.400లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.100లు ధరఖాస్తు రుసుం చెల్లించి అన్‌లైన్‌లో ధరఖాస్తు పూర్తిచేయాలన్నారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 27న అన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహించబడుతుంది. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నంద్యాల పాలిటెక్నిక్ కళాశాలలో ఉచితశిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 1న ప్రారంభమయ్యే ఈ ఉచిత శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నంద్యాల పాలిటెక్నిక్ కళాశాల యందు 20 కంపెనీలకు చెందిన ప్లేస్‌మెంట్ ద్వారా ఉద్యోగాలు వచ్చాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి20, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహరతి చవితి రోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాది కాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి .కాగా సాక్షి గణపతి స్వామివారికి పంచామృతాల తోనూ, ఫలుఫలోదా కాల తోనూ, హరిద్రోదకం, శుద్దజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్ర దాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

## ఆంజనేయ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు



**నంద్యాల టెక్కె, 20 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం బస్టాండు సమీపంలోని బైటిపేట ప్రాంతంలో వెలసిన శ్రీ ఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి.రామాంజనేయ శర్మ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీ లెక్కించగా రూ.5,53,906లు ఆదాయం వచ్చిందని 12నెలలకు గాను ఈ ఆదాయం వచ్చిందని గతేడాది కంటే రూ.13434లు అధికంగా ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ తనిఖీ అధికారి ఎస్.శశికుమార్, దేవస్థానం ఛైర్మెన్ చెన్నా వెంకటేశ్వర్లు, దేవస్థానం ప్రధాన అర్చకులు జీవీ. సుబ్బయ్య, ధర్మకర్తలు నల్లబోతుల విజయలక్ష్మి, చిన్న మాతంగి జమ్మీశ్వరి, ఎర్రగుంట్ల లక్ష్మీదేవి, ఎం.జయస్బుడు, బాలాజీ సేవా ట్రస్టు సభ్యులు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని బార్ అసోసియేషన్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

**ఆదోనిలీగల్, మార్చి20, ప్రభాతవార్త;** ఆదోని బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ బుధవారం ఆదోని బార్ అసోసియేషన్ నాయకులు విడుదల చేశారు. ఈనెల 22, 23వ తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 26న నామినేషన్ల పరిశీలన, అదే రోజున ఉప సంహరణ, 27న పోలింగ్, అదే రోజు సాయంత్రం ఫలితాల ప్రకటన ఉంటుందని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాదులు శ్రీరాములు, మల్లికార్జున తెలిపారు. వార్షిక సబ్‌స్క్రిప్షన్ కట్టిన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పిస్తామని బార్ అసోసియేషన్ నాయకులు అనితాభాయి తెలిపారు. అయితే దీనిపై సీనియర్ న్యాయవాదులు జి.సి.రంగన్న, ఖాసీం అభ్యంతరాలు తెలిపారు. అయితే బార్ రూం నిర్వహణ ఎలా చేయాలో కూడా సలహాలు ఇవ్వాలని ఈసీ మెంబర్లు కోరారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు విశ్వనాథ్‌రెడ్డి, విరూపాక్షిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జీవన్‌సింగ్, అబ్దుల్‌రషీద్, తబ్రేజ్, ఇతర జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## హొళగుందలో పోలీసు కవాతు



**హొళగుంద, మార్చి 20, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా కేంద్ర బలగాలు హొళగుంద, కోగిలతోట, ఎల్లార్తి గ్రామాల్లో బుధవారం పోలీస్ కవాతు నిర్వహించినట్లు ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, హొళగుంద ఎస్ఐ పెద్దయ్యనాయుడులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు చేపడతామన్నారు. అలాగే గ్రామాల్లో ఆయా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు గొడవలకు పాల్పడకుండ పోలీస్ సిబ్బందికి సహకరించాలని సూచించారు. అలాగే ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా ఎన్నికల కమీషన్ ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎఫ్(బిఎస్ఎఫ్) ఆఫీసర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో కిందపడేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు



**చాగలమర్రి, మార్చి20, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చాగలమర్రిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆసుపత్రి ప్రాంగణంలో విచ్చలవిడిగా పడేసిన వైనం చోటు చేసుకుంది. ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు ఎక్కువై ప్రజలు వాంతులు, విరేచనాలతో ఇబ్బందులు పడుతుంటే ఆసుప్రతి సిబ్బంది ప్రజలకు ఇవ్వకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను కిందపడేయడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన వైద్యులే ఇలా ప్యాకెట్లను పాడేస్తుంటే ప్రజలకు వైద్యసేవలు అందించేవారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## గుప్తనిధుల వేటగాళ్లను అదుపులోకి తీసుకున్న అటవీశాఖ అధికారులు



**ఆత్మకూరు మార్చి20, ప్రభాతవార్త:** నాగులూటి రేంజ్ పరిధిలోని ఆత్మకూరు వన్యప్రాని విభాగం పరిధిలో వీరభద్రాలయం సమీపంలో గుప్తనిధులు తవ్వడం కోసం వచ్చిన ఇద్దరు ముదాయిలను అటవీశాఖ అధి కారులు అదుపులోకి తీసుకోని విచారణ చేసిన్నట్లు రేంజర్ దొరస్వామి తెలిపారు. బుదవారం పట్టణంలోని నాగులూటి రేంజ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలు వివరాలను వెల్లడించారు. వెంకటాపురం బీట్‌లోని అటవీ ప్రాంతంలోని నాగులూటి వీరభద్రస్వామి గుడి వద్ద గుప్తనిధుల కోసం అన్వేషిస్తున్న రాబడిన సమాచారం మేరకు అదుపులోకి తీసుకోని విచారణ చేయడం జరిగిందన్నారు. వెలుగోడు మండలం వెంకటయ్య, గోవర్ధాన్‌ఆచారి అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారిపై అటవీ హక్కు చట్టం క్రింద కేసు నమోదు కోర్టుకు హాజరుపర్చడం జరిగిందన్నారు. అటవీలోకి అటవీశాఖ అధికారులు అనుమతులు లేకుండా ప్రవేశించిన గుప్తనిధులు తవ్వడానికి వెళ్లిన వన్యప్రానులను వేటాడి చంపిన కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయని డిప్యూటి డైరెక్టర్ సాయిబాబ ఆదేశాలు జారి చేయడం జరిగిందని నాగులూటి రేంజ్ అధికారి వెల్లడించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రత్నకుమారి, ఎఫ్‌బిఓ ఈదన్న, ప్రొటెక్షన్ వాచ్చర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని గెలిపించుకుందాం



**కౌతాళంరూరల్, మార్చి20, ప్రభాతవార్త;** వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని త్వరలో జరగబోయే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని వైసీపీ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి కన్వీనర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా 14వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శ్రీశ్రీ జగద్గురు ఖాదర్‌లింగస్వామి, ఉరుకుంద నరసింహస్వామి, బుదుములదొడ్డి ఆంజనేయస్వామి ఆలయాల్లో స్వామివార్లను దర్శనం చేసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమయ్యిందన్నారు. అలాగే మా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని మరలా గెలిపించుకోవాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్ పాల్దఇనకర్, పీపే వెంకటరామిరెడ్డి, దాట్ల సుబ్బరాజు, గురురాజ్‌గౌడ్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, చౌదరి బసవ, ఉప సర్పంచ్ సక్కరి తిక్కయ్య, ఛైర్మన్ వడ్డేరామన్న, ఉమాపతి, మాజీ సర్పంచ్ అవతారం, నాయకులు సమ్మద్, రాజ్ అహ్మద్, ఈడిగ శివ, భీమేష్, ఉలిగప్ప, గిరి పూజారితాత, వార్డుమెంబర్ రామకృష్ణ, యలీ ఖాసీం, కబడీ వీరేష్, సుమన్, మోదీన్, వడ్డే హుసేని, ఎన్‌టీఆర్ నగర్ వీరేష్, పింజారి బాషా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు

**:- ఎస్ఐ పెద్దయ్య నాయుడు**



**హొళగుంద, మార్చి 20, ప్రభాతవార్త :** అక్రమ మద్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ పెద్దయ్య నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెరణికి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అక్రమ మద్యం తరలిస్తుండగా పోలీసులు చకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టక్రియ నాయక్, దుర్గానాయక్, పరమేష్ నాయక్‌లు కర్ణాటక రాష్ట్రం రారావి నుండి అక్రమంగా నెరణికి గ్రామానికి తీసుకెళ్తున్న అక్రమ మద్యంను హెబ్బటం గ్రామం కురుకుంద రోడ్డులో పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమ మద్యం తరలిస్తున్న వారి వద్ద నుండి 8బాక్సులు (768టెట్రా ప్యాకెట్లు) కర్ణాటక మద్యం, రెండు మోటారుసైకిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పెద్దన్న, వెంకటేష్, రామాంజనేయులు, రామాంజి పాల్గొన్నారు.

## ఈబిసి కాలనీలో డ్రైనేజీలు శుభ్రం చేయాలి

**:- మాషాఅల్లా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు**

**హొళగుంద, మార్చి 20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని ఈబిసి కాలనీతో పాటు అన్ని కాలనీల్లో డ్రైనేజీ కాలువలు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని మాషాఅల్లా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపాపతికి బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మాషాఅల్లా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలోని ఈబిసి కాలనీతో పాటు కొన్ని కాలనీల్లో డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి డ్రైనేజీ నీరు రోడ్డుపై రావడంతో కాలనీలో దుర్వాసన వెదజల్లుతుందన్నారు. దీంతో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. కావు ప్రజలు వ్యాధుల బారిన పడకుండ ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. తక్షణమే డ్రైనేజీలు శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని వారు కోరారు.

## వైభవంగా బంగారమ్మ దేవర ఉత్సవాలు



**పెద్దకడుబూరు, మార్చి 20, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో వెలసిన బంగారమ్మ అవ్వ దేవర ఉత్సవాలు బుధవారం గ్రామస్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. తెల్లవారుజామునే గ్రామసర్పంచ్ పల్లవి నరేష్‌కుమార్‌గౌడ్ దంపతులు, కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుండే గ్రామస్తులు ప్రతి ఇంటి నుండి పూర్ణకుంభాలతో భారీ ఊరేగింపుగా వచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత దేవర ఉత్సవాలు జరుగుతుండడంతో చుట్టుపక్కల గ్రామస్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ సర్పంచ్ పల్లవి నరేష్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే గ్రామపెద్దల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. దేవర సందర్భంగా గ్రామ దేవతను వైసిపి, టిడిపి నాయకులు దర్శించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఎస్ఐ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, వైసిపి, టిడిపి నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు.

